పాఠం

# 27. మేఘాలు



మేఘాలు కమ్ముకు వచ్చాయి
వానలు మెండుగ కురిశాయి
వాగులు, వంకలు పొంగాయి
చెరువులు కుంటలు నిండాయి
రైతు దుక్కిని దున్నాడు
పంటలు బాగా పండాయి
కుప్పలు అన్నీ నూర్చాడు
ధాన్యం ఇంటికి చేర్చాడు

జాలరి చెరువుకు వచ్చాడు
ఝషాలనెన్నో పట్టాడు
సంతలో వాటిని అమ్మాడు
సరుకులు ఎన్నో కొన్నాడు
ఇంటికి తీసుకు వెళ్లాడు
కమ్మని వంటలు తిన్నాడు

© SCERT not to be republished

## వినండి - మాట్లాడండి



(అ) పాఠం బొమ్మను చూడండి. బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? వాళ్లు ఏం చేస్తున్నారు?

(ఆ) జాలరి చేపలను సంతలో అమ్మాడు కదా! సంతలో ఇంకా ఏమేమి అమ్ముతారు?

(ఇ) వానలు బాగా పడితే ఏమవుతుంది?

## చదవండి

(అ) పాఠంలో 'లు' అక్షరం చివరగా ఉన్న పదాలను చదవండి. వాటికి '◯' చుట్టండి.

(ఆ) "చేపలను పట్టాడు". అని అర్థంవచ్చే వాక్యం కింద పాఠంలో గీత గీయండి.

(ఇ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను గుర్తించండి. ఈ అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.



మేఘం

మే | ఘం



ఝషం

ఝ | షం



ఋషి

ఋ | షి

© SCERT not to be republished

(ఈ) కింది పదాలను గబగబా చదవండి.

| | | |
|---|---|---|
| మేఘం | ఋషి | కషాయం |
| మాఘం | ఋతువు | కాషాయం |
| ఝషం | ఉష | ఘంటారావం |
| ఝరి | షికారు | ఝంఝూమారుతం |

(ఉ) కింది పదాలు చదవండి. గడిలో ఉన్న అక్షరాన్ని పదాలలో గుర్తించి సున్నా చుట్టండి.

ఘటం, సంఘం, ఘనం, మేఘం — ఘ

దయ, ఝషం, ఝరి, జగడం — ఝ

ఔషధం, కోపం, ఉష, జపం, మేషం, వేషం — ష

ఋడగ, ఋతువు, పుడక, ఋషి, ఋణం — ఋ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఊ) కింది బొమ్మలు ఆధారంగా వాక్యాలు చదవండి. రాయండి.

1. మేషం అంటే  ......మేషం అంటే మేక......

2. ఝషం అంటే  ..............................

3. కమఠం అంటే  ..............................

4. ఘటం అంటే  ..............................

5. ఋషి అంటే  ..............................

(ఎ) కింది వాక్యాలు చదివి ఖాళీలో సరైన పదం ఎంపిక చేసి రాయండి.

1. .......................... అనేది ఒక నెల (మాఘం, మేఘం)
2. .......................... అనేది ఒక జంతువు (మేషం, వేషం)
3. .......................... అంటే చేప (ఝషం, ఝరి)
4. .......................... అంటే కుండ (ఘటం, సంఘం)
5. .......................... ఒక బాలిక పేరు (ఉష, కషాయం)

(ఏ) కింది వాక్యాలు చదవండి. సొంత మాటల్లో చెప్పండి. తరువాత ఏం జరిగి ఉంటుందో చెప్పండి?

ఒక రోజు ఉష, రఘు బడికి బయలుదేరారు.

ఇంతలో మేఘాలు ముసిరాయి.

గొడుగు తీసుకొని బయలుదేరారు.

ఈదురు గాలులు వీచాయి.

గాలికి గొడుగు ఎగిరిపోయింది.

©SCERT not to be republished



## రాయండి

**(అ) ష, ఘ, ఝ అక్షరాలకు గుణింతాలు చేర్చి గళ్లల్లో రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ష | షా | షి | | | | | | | | | | |
| ఘ | | | | | | | | | | | | |
| ఝ | | | | | | | | | | | | |

**(ఆ) కింది వాక్యాలు పూరించండి.**



1. వానలు కురిపించేవి ______________
2. మేకలు తినేవి ______________.
3. నీటిలో ఉండేవి ______________.
4. కింద పడితే పగిలిపోయేవి______________.
5. వానలు పడితే పారేవి ______________ .

**(ఇ) కింది బొమ్మను చూడండి. బొమ్మలో మీకు తెలిసిన పదాలు రాయండి. కథ ఊహించి చెప్పండి.**



..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

© SCERT not to be republished